బాంబు పేలుళ్లపై విమర్శలు అర్ధరహితం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

కేబినేట్ సమావేశం 15కు వాయిదా




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 320 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 13 నవంబర్ 2025


# మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

● మంత్రి పదవి కోసం తానెప్పుడూ అడగలేదు ● పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ



**హైదరాబాద్,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి మిగతా2లో...



## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

రాయలసీమ స్నాతకోత్సవంలో గవర్నర్ జస్టిస్ నజీర్

**కర్నూలు,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో కూడా మార్పు రావాలని ఏపీ గవర్న్ అబ్దుల్ నజీర్ సూచించారు. ముఖ్యంగా సాంకేతికంగా, విజ్ఞానపరంగా జరుగుతున్న అభివృద్ధివైపు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లా రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. స్నాతకోత్సవంలో అధికంగా బాలికలే బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని, బాలురు మిగతా2లో...

## ఢిల్లీ పేలుడు బాధితులకు ప్రధాని మోదీ పరామర్శ



**ఢిల్లీ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధాని నరేంద్రమోదీ పరామర్శించారు. రెండు రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని రాగానే ప్రధాని నేరుగా ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఒక్కొక్కరిని కలిసి మాట్లాడారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారుఆ తర్వాత ప్రధాని ఆస్పత్రి నుంచి నేరుగా ప్రధాన మంత్రి కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మరికాసేపట్లో పేలుడు ఘటనపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఉన్నతాధికారులతో మిగతా2లో...

## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినేట్

మృతులకు మంత్రివర్గం సంతాపం

ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని ప్రకటన



**న్యూఢిల్లీ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు మిగతా2లో...

## నమో అంటే..నాయుడు, మోదీల కలయిక

వికసిత భారత్ విజన్ మేరకు నడుస్తున్నాం

అందుకే పెట్టుబుడులు వస్తున్నాయి

ఢిల్లీలో మీడియతో మంత్రి లోకేశ్




**న్యూఢిల్లీ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు మిగతా2లో...

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం

కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం

ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు

జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు



**నల్లగొండ,12 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, మిగతా2లో...

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

యువత కొత్త ఆలోచనలతో రావాలి

మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు




## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్

రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు

రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష



**హైదరాబాద్,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగతా2లో...



## మేడారంలో మంత్రుల పర్యటన

పనులను పర్యవేక్షించిన మంత్రులు

భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు

**ములుగు,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు

మిగతా2లో...

## కాళేశ్వరం పునరుద్దరణపై కసరత్తు

ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు

అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష







## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా..

- లెంపలు వేసుకున్న కొండా సురేఖ

# బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్–ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసీన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసీన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు. గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు.

# బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

**● సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి**



**సంగారెడ్డి,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ – ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకీ ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతున్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమ లు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తు న్నారన్నారు. సమ్మక్క – సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కాళేశ్వరం పునరుద్దరణపై కసరత్తు

**హైదరాబాద్,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాళేశ్వరం పునరుద్దరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా..



**హైదరాబాద్,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు–ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

# ఆత్మాహుతి దాడిలో మరో కారు

**● గుర్తించిన కారు కోసం గాలింపు**

**న్యూఢిల్లీ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

# స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

## యువత కొత్త ఆలోచనలతో రావాలి

## మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

**హైదరాబాద్,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వయం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

కూడా అత్యధిక సంఖ్యలో బంగారు పతకాలు సాధించి కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో దోహదమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచం సాంకేతికవైపు దూసుకుపోతున్న తరుణంలో వచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఢిల్లీ పేలుడు బాధితులకు ప్రధాని మోదీ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడి ఘటనపై సమగ్ర వివరాలను తెలుసుకోనున్నారు. పేలుడు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించనున్నారు. కాగా గత సోమవారం రాత్రి 7 గంటలకు ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఓ I20 కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడులో అక్కడికక్కడే 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 75 మంది వరకు గాయపడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో మొత్తం మృతుల సంఖ్య 12 కు చేరింది. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇప్పటికే పలువురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి అస్సాం పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

# ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటించింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నా రు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ.25, 060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను తీసుకొచ్చా రు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# నమో అంటే..నాయుడు, మోదీల కలయిక

(మొదటి పేజీ తరువాయి)

కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన ప్రక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్టాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని లోకేశ్ తెలిపారు.

# మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపాంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.

# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్‌ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్క్‌ల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

# కేబినేట్ సమావేశం 15కు వాయిదా



**హైదరాబాద్,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారంజరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 15వ తేదీకి వాయిదా పడింది. శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. వాస్తవానికి తెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగాల్సి ఉండే. కానీ సమావేశాన్ని 12వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ ఇవాళ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఫలితం తేలిన మరుసటి రోజున కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

# అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి



**ములుగు,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన మంత్రులు మంత్రి సీతక్క సమ్మక్క, సారలమ్మ, పగిడిద రాజు, గోవిందరాజులు అంటే మా సీఎం మంత్రులు, మాకు ఉండేది బంధం, బాధ్యతా,భక్తి, భావోద్వేగం అందుకే నిష్టతో, చిత్తశుద్ధితో మేడారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి మహా మేడారం జాతరలోపూ అన్ని పనులు పూర్తి చేస్తాం చిత్తశుద్ధి, బాధ్యతతో అధికారులు నిరంతరం పనిచేస్తున్నారు సమ్మక్క సారలమ్మల విశ్వాసం, ఆదివాసుల అస్తిత్వం, ఆత్మగౌరవం, భక్తులు కోరికలు కొంగుబంగారం లా తీర్చే తల్లుల ఘన కీర్తిని ప్రపంచానికి పది తరాల్లో నిలిచిపోయేలా పనిచేస్తున్నాం అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు సలహాలు ఇస్తున్నాము మిషన్ లాగా 90 రోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నాము నిర్ణీత గడువు లోపు పనులు పూర్తి చేస్తాం సమ్మక్క సారలమ్మ చాలా పవర్ఫుల్ ప్రతిపక్షాలు, కొన్ని రాజకీయ పత్రికలు దేవుని మీద రాజకీయాలు, తప్పుడు వార్తలు రాయడం సరికాదుఈ ప్రాంత గొప్పతనాన్ని చాటేలా పనులు కొనసాగుతున్నాయిగత ప్రభుత్వము 10 కోట్లతో చెక్ డ్యాములు కట్టి వాటిని కూల్చడానికి కోటి రూపాయలు ఖర్చు చేసింది కానీ మా ప్రభుత్వం అలా కాదు.. పెట్టిన ప్రతి రూపాయి శాశ్వతంగా నిలిచిపోయేలా కృషి చేస్తున్నాం ఈ ప్రాంత బిడ్డలుగా ఆ జాతి బిడ్డలుగా బాధ్యతగా పనిచేస్తున్నాంఅధికారం కోసం అలంకారం కోసం కాదు మా అస్తిత్వము



ఆత్మగౌరవం కోసం భక్తుల విశ్వాసం కాపాడడం కోసం పది తరాలు నిలిచిపోయేలా పనులు జరుగుతున్నాయి మరొక వారం రోజుల్లో పనుల అభివృద్ధి మీకే కనిపిస్తుంది దేవుడి దగ్గర తప్పుడు ప్రచారాలు వద్దు రాజకీయాలు వద్దు ప్రకృతి దేవతలు సమ్మక్క సారలమ్మలు బంగారు పతివరు లేకున్నా కోట్ల మంది భక్తులు సందర్శించుకుంటున్నారంటే అది భక్తుల విశ్వాసం ఆ విశ్వాసాలను ఎత్తిపట్టే విధంగానే పనులు కొనసాగుతున్నాయిఆదివాసుల అస్తిత్వం, భక్తుల నమ్మకం, వనదేవతల త్యాగం చరిత్ర సీఎం ఆదేశాల మేరకు పనులు పూర్తి చేస్తాం

---

# ప్రభుత్వ భూమిపై చిరు వ్యాపారుల నుండి దళారులలా దోచుకుంటున్న వ్యాపారస్తులు?



**- వ్యాపారస్తులు, మున్సిపల్ అధికారులు కలిసి చేస్తున్న వ్యాపారంలా ఉందంటున్నారు పరిశీలకులు?**

**- చిరు వ్యాపారస్తుల నుండి వసూలు చేస్తున్న సొమ్ము మున్సిపాలిటీకే చెందేలా చూడాలని అంటున్నారు స్థానికులు?**



**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 12(పిసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిలో మంచి పేరు ఉన్న డివిజన్ కేంద్రం ఇది. అభివృద్ధిలో మాత్రం అంతా శూన్యమే. గత సంవత్సరం క్రితం హడావుడి చేసి రహదారి విస్తరణ పనులను చేపట్టారు బడ్జెట్ లోటు అంటూ అభివృద్ధిని అర్ధాంతరంగా నిలిపివేశారు. రహదారి విస్తరణ కన్నా ముందు చిరు వ్యాపారస్తులు, వాహనదారులు ప్రధాన రహదారిని వదిలేసి వ్యాపారం చేసుకునేవారు. ప్రస్తుత పరిస్థితి రహదారులు పూర్తిగా ప్రమాదాలకు నిలయంగా మారాయి అంటున్నారు స్థానికులు?. జాతీయ రహదారిలో వెళ్తున్న భారీ వాహనాలకు ద్విచక్ర వాహనదారులు అడ్డురావడంతో తరచూ ప్రమాదాలకు భారీ వాహనాలు గురవుతున్నాయని తప్పు ఎవరిదైనా భారీ వాహనదారుడు దగ్గర నుండి నష్టపరిహార మూల్యం తీసుకుంటారు?. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి విస్తరణ అనంతరం 55 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ చిరు వ్యాపారస్తులు సుమారు 30 ఫీట్ల రోడ్డును ఆక్రమిస్తూ ఉన్నారని దీనివలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు?. గతంలో ఇరుకు రోడ్ల వలన తిరుగు వ్యాపారస్లను ఎవరూ పట్టించుకోలేదని కాయకష్టం చేసి ఎండనక వాననక వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన కొన్ని నిజాలు 55 ఫీట్ లో భూమి ప్రభుత్వానికి చెందినదే అయినప్పటికీ కొందరు వ్యాపారస్తులు వారి వ్యాపార సముదాయాల ముందు చిరు వ్యాపారస్తులు వ్యాపారం చేసుకుంటుంటే వారి వద్వారి వద్ద నుండి 2000 నుండి 10000 వరకు అధిక కిరాయిని వసూలు చేస్తున్న వ్యాపారస్తుల పై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు?. ప్రభుత్వ భూమిలో చిరు వ్యాపారం చేసుకుంటూ బడా వ్యాపారస్తులకు కిరాయి కట్టడం ఏమిటని స్థానికులు కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చిరు వ్యాపారం నుండి వసూలు చేసే డబ్బును వ్యాపారస్తులకు వెళ్లకుండా మున్సిపాలిటీలోనే జమ అయ్యేలా చూడాలని అది కూడా చిరు వ్యాపారస్తులకు తక్కువ ధరలో కిరాయిని వసూలు చేస్తూ వారికి రసీదు ఇస్తే ప్రభుత్వ ఖాతాలో ఈ సొమ్ము జమ అవుతుందని ఈ డబ్బుల వలన సిబ్బందికి జీతాలు సమయానికి అందించడమే కాకుండా కొన్ని అభివృద్ధి పనులకు కూడా వినియోగించుకునే వీలు కలుగుతుందని పరిశీలకులు వారి మనసులోని భావాన్ని వెళ్లబుస్తున్నారు?. ఎంతో శ్రమకు ఓర్చి చిరు వ్యాపారం చేసుకుంటుంటే సరిగా లాభాలు రాక కొందరు బాధపడుతూ వ్యాపారస్తులకు కిరాయి కట్టలేక ఆ ప్రాంతాన్ని వదిలి మరో ప్రాంతానికి వెళ్ళటం తప్ప వేరే మార్గం లేక ఎవరికి కోపం వచ్చినా ఖాళీ చేయాల్సింది చిరు వ్యాపారస్తుడే. చిరువాపారస్తులకు జీవనోపాధి కల్పిస్తూ వారి కుటుంబ పోషణ చేసుకునే విధంగా అధికారులు వారికి మార్గం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది అంటున్నారు.

---

# దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తుంగలో తొక్కిన వైనం....

**కుక్కల స్వైర విహారం అపరిశుభ్రతతో, కంపు-దుర్వాసన.**

**వరంగల్, హనుమకొండ, ఉమ్మడి న్యాయస్థానాల్లో కొరవడుతున్న శుభ్రత.**

**హనుమకొండ,నవంబర్ 12(పిసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ మధ్యకాలంలో ఇచ్చిన తీర్పు.. జనసంచారంలో కుక్కలు తిరుగుతూ జనాలను కరవడం వలన "రేబిస్" వ్యాధి సోకి ప్రాణాలు సైతం గాలిలో కలిసిన సందర్భాలను గుర్తుచేస్తూ జనాల మధ్య కుక్కల విహారాన్ని నివారించాలని ఆయా సంబంధిత రాష్ట్రాల ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి తీర్పునిచ్చింది, ఇట్టి తీర్పును తుంగలో తొక్కుతూ మన వరంగల్ హనుమకొండ ఉమ్మడి జిల్లాలోని డిజిటల్ కోర్టు ప్రాంగణం లో కొనసాగడం విచారకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఈ యొక్క పది బవనాల డిజిటల్ కోర్టుల ప్రాంగణాన్ని భారత ప్రధాన సుప్రీంకోర్టు న్యాయమూర్తి గారే ప్రారంభించడం గర్వనీయం, వరంగల్ హనుమకొండ జిల్లా కేంద్రంలోని అదాలత్ ప్రాంగణం ప్రతి వాదులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, సుమారు వేలాది మందితో కిటకిటలాడుతూ ఉండే న్యాయ ప్రాంగణం తీవ్ర అశుభ్రమైన వాతావరణంలో కంపు కొడుతుందని దీనితోపాటు దోమలు ఈగలు, వీర విహారం చేస్తున్నాయని తక్షణమే ఈ పరిస్థితిని గమనించి పరిష్కరించాలని న్యాయవాదులు కోరుతున్నారు, ఈ విషయంలో జిల్లాస్థాయి న్యాయశాఖ అధికారులు మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం, నిత్యం కోర్టు ప్రాంగణంలో పోలీసులు అన్ని శాఖల అధికారులు వస్తూ పోతున్న పట్టించుకోకపోవడం వెనుకాల



అంతర్యం ఏమిటి అనేది అంతు చిక్కనిదిగా ఉంది? "హారే రామ హరే కృష్ణ అన్నపూర్ణ ఐదు రూపాయల భోజనం సరేగాని.... అధికారుల బాధ్యత రాహిత్యంతో వ్యవహరించడం వలన కోర్టుకు వచ్చే సాదాసీదా మధ్యతరగతి వర్గాల వారు హరే రామ హరే కృష్ణ 5 రూపాయల భోజనం పై ఆసక్తి చూపుతున్నారు, కానీ ఆ చుట్టుపక్కల తిని పారేసిన విస్తారాకులు అన్నం చాలా రోజులుగా తీసివేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అన్నపూర్ణ అన్నానికి వచ్చిన వారు తీవ్ర దుర్వాసనతో ముక్కు మూసుకొని తప్పనిసరి పరిస్థితుల్లో భోజనాన్ని ఆరగిస్తున్నారు ఈ అన్నపూర్ణ ఐదు రూపాయల భోజనం హరే రామ హరే కృష్ణ కేంద్రాన్ని భారత అత్యున్నత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించడం కొస మెరుపు! పై అధికారులకు తెలియపరుస్తాం వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి. ఇట్టి విషయాన్ని పి సి డబ్ల్యూ న్యూస్ అధ్యక్షులు వలస సుధీర్ కార్యదర్శి రామాకాంత్ ల దృష్టికి తీసుకువెళ్లగా.. స్పందించిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. అపరిశుభ్రతతో కూడిన వైనం తమ దృష్టికి వచ్చిందని ఈ విషయయంపై అధికారులకు తెలియపరచి తక్షణమే పరిష్కరిస్తామని ప్రధానంగా కోర్టులో కుక్కల బెడద అనే అంశం వివిధ సామాజిక మాధ్యమాల్లో చూసామని ఇది బాధాకరమని కోర్టులోని బాధ్యత గల శాఖ అధికారులకు నగరపాలక శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఇకనుండి పరిశుభ్రత పట్ల కుక్కల బెడద వలన తగు జాగ్రత్తలు తీసుకుంటామని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, ప్రధాన కార్యదర్శి రామా కాంత్, ఉపాధ్యక్షులు మైదం జైపాల్, 20 సంవత్సరాల ఈసీ నెంబర్ ఇజ్జగిరి సురేష్, న్యావద చేసి నాయకులు రామగౌని నర్సింగరావు అన్నారు.

---

# యశ్వంత్ దాసరికి "యువ శాంతి దూత" అవార్డు



శాంతియుత అవార్డు అందుకున్న యశ్వంత్ దాసరి

**వరంగల్, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈసిఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరికి అంతర్జాతీయ శాంతి ప్రోత్సాహక సంస్థ నుండి "యువ శాంతి దూత అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డును సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ ప్రదానం చేశారు.యశ్వంత్ దాసరి క్రీడా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, శాంతి మరియు సామరస్య విలువలను ప్రోత్సహించినందుకు ఈ గౌరవం లభించింది.యశ్వంత్ దాసరి తల్లిదండ్రులు విజయ్ కుమార్ , వసంత తమ కుమారుడు సాధించిన ఈ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు. యశ్వంత్ దాసరి మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు గొప్ప ప్రేరణ. భవిష్యత్తులో భారతదేశానికి కీర్తి తేవడానికి ఎయిర్ పిస్టల్ షూటింగ్ రంగంలో మరింత కృషి చేస్తాను," అన్నారు.

# బీసీ బిల్లు తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేసిన సోదా రామకృష్ణ





**హనుమకొండ, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి ప్రాంగణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న "బీసీ బిల్లు ధర్మపోరాటం" మూడవ రోజు దీక్షను ఆల్ ఇండియా వాల్మీకి యూత్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సోదా రామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాజ్యాంగబద్ధమైన వాటా తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఉద్యమం తెలంగాణలో మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా విస్తరించాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ బిల్లును రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించి, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి జేఏసీ ఉపాధ్యక్షులు ఊరగాని యాదగిరి గౌడ్, కాకతీయ యూనివర్సిటీ కౌన్సిల్ సభ్యుడు, జేఏసీ చైర్మన్ మాజీ ఉద్యమకారుడు చిర్ర రాజు గౌడ్, ప్రముఖ బీసీ నాయకులు తుపాకుల రవి, విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆరేగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారిత పురస్కారాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**● జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం సబిత**

**మహబూబాబాద్, నవంబర్.12(పి.సి.డబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు డిసెంబర్ 3నఅంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం దివ్యాంగులకు, సంస్థలకు రాష్ట్ర స్థాయి దివ్యాంగుల సాధికారిత పురస్కారాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఎం.సబిత, నేడు ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్హులైన వారు, సంస్థలు 18వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం,మార్గదర్శకాల కోసంwww.wdsc.telangana.gov.in వెబ్సైట్ నుసందర్శించగలరని, దరఖాస్తులను సంబంధిత ధ్రువ పత్రాలతో కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ శాఖ వారి కార్యాలయం, రూమ్ నెంబర్ 2 నందు తేది: 18.11.2025 లోపు అందజేయాలని అధికారి పేర్కొన్నారు.

# అజిత్-133 పత్తి రకం క్షేత్ర ప్రదర్శన

**● రైతుల కోసం కొత్త అవకాశాలు**






**రేగొండ, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి జిల్లా, వెంకటాపురం మండలం, నారాయణ గిరిపల్లి గ్రామంలో బుధవారం అజిత్-133 పత్తి రకం క్షేత్ర ప్రదర్శన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆర్. విజేందర్ రెడ్డి సాగు చేసిన పొలంలో ఏర్పాటు చేశారు.ప్రదర్శనలో పాల్గొన్న కంపెనీ ఏఆర్ఎం. టి. సురేష్, అజిత్-133 రకం పత్తి మొక్క యొక్క ప్రత్యేకతలను వివరించారు. ఈ రకం పత్తి అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది, అధిక సంఖ్యలో కాయలు కలిగి ఉంటుంది, మరియు 100-120 కాయలు కలిగి పత్తిని సులభంగా తీయగల సామర్థ్యం ఉందని తెలిపారు.కంపెనీ ప్రతినిధి సిహెచ్ శ్రీనివాస్ మరియు డిస్ట్రిబ్యూటర్లు లక్ష్మీ ఫర్టిలైజర్ రేగొండ, సురేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా చర్చలు జరిపారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో సుమారు 200-250 మంది రైతులు పాల్గొని అజిత్-133 పత్తి రకం దిగుబడి, లాభదాయకత మరియు ఆచరణాత్మక ఫలితాలను పరిశీలించారు.ఈ క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులు అత్యాధునిక పత్తి రకాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, పత్తి సాగులో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం, మరియు వ్యవసాయంలో ఆర్థిక లాభాలను పెంచుకోవడం వంటి విషయాలను చర్చించారు.భవిష్యత్తులో ఈ విధమైన కార్యక్రమాలు కొనసాగిస్తూ, రైతులకు ఆధునిక సాగు సాంకేతికతను చేరవేయడం లక్ష్యంగా ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## న్యాయవాదుల సమస్య గురించి పోరాడుతాను:పొన్నం అశోక్...





**కరీంనగర్,నవంబర్12(పీసీడబ్ల్యూ న్యూస్):**నన్ను బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపిస్తే న్యాయవాదుల సమస్య లపై బార్ కౌన్సిల్ లో పోరాడుతానని పొన్నం అశోక్ గౌడ్ హామీ ఇస్తున్నాననీ అన్నారు.బార్ కౌన్సిల్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కోర్టు కు వచ్చిన పొన్నం అశోక్ గౌడ్ ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు శాలువ కప్పి సన్మానం చేశారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో లోని న్యాయ వాదుల సమావేశ మందిరంలో పొన్నం అశోక్ గౌడ్ న్యాయ వాదులతో మాట్లాడుతూ జనవరి 2026 లో జరిగే ఎన్నికలో నేను బార్ కౌన్సిల్ మెంబర్ గా పోటీచేస్తూ నట్లు దానికి న్యాయ వాదుల సంపూర్ణ మద్దతు తెలిపి తనకు మొదటి ప్రాధాన్యత ఓట్ ఇవ్వాలని కోరారు. జూనియర్ న్యాయ వాదుల స్టైఫండ్ విషయం, సెక్షన్ 41 సి ఆర్ పి పైన, వెల్ఫేర్ విషయం, రిటైర్మెంట్ బెనిఫిట్ గురించి, ప్రస్తుతం ఉన్న 2 లక్షలనుండి 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం, కౌన్సిల్ అకౌంట్ విషయం లపై బార్ కౌన్సిల్ సమావేశం లో పోరాడుతానని హామీ ఇస్తున్నాను. అదేవిధంగా అందరికీ జవాబు దారిగా, అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. కరీంనగర్ జిల్లా కోర్టు తన పుట్టిల్లు గా అందుకే ప్రచారం ఇక్కడి నుండి మొదలు పెట్టానని అన్నారు. బార్ అధ్యక్షులు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు పెంచల ప్రభాకర్ రావు, కె మాధవ రావు, కుసుంబ కృష్ణ రావు ,పి అశోక్, జి మల్లారెడ్డి పటేల్, బాస సత్యనారాయణ, కె శ్రీనివాస్ రెడ్డి, సొల్లు సత్యం, శ్రీధర్ రావు లు మాట్లాడుతూ అశోక్ గౌడ్ కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులుగా, హై కోర్టు లో రెండు సార్లు అధ్యక్షులుగా పని చేసి మంచి పేరు సంపాదించుకొన్నారని, ఈ ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లీగల్ సెల్ చైర్మన కల్లేపల్లి లక్ష్మయ్య, లీగల్ సెల్ బాధ్యులు భుక్య రజనీష్, కొత్త ప్రకాశ్, శంకర్, సృజన్ , కూర శ్రీనివాస్ రెడ్డి, ఉప్పుల అంజన్ కుమార్, టి పవన్ కుమార్,సీనియర్ న్యాయవాదులు రాచకొండ ప్రభాకర్, గంజి స్వరాజ్ బాబు, శ్రీనివాస్, పరమేశ్వర్, మహిళ న్యాయవాదులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడ్వాయి గుత్తికోయ గూడల్లో వరద బాధితుల పక్కన నిలిచిన మంత్రి సీతక్క

- కాఫీడ్ సంస్థ సహకారంతో నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ
- వరద బాధిత కుటుంబాలకు ఊరటనిచ్చిన ప్రభుత్వం







**తాడ్వాయి,నవంబర్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):**ములుగు జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వర్షాల కారణంగా తాడ్వాయి మండలంలోని జలగలంచ పరిధి గుత్తికోయ గూడల్లో తీవ్ర నష్టం సంభవించిన విషయం తెలిసిందే. కొందరి గూడెల్లో ఇళు ్ళ జారిపోవడం, గోడలు కూలిపోవడం, ఆహార ధాన్యాలు పాడైపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బాధితుల పక్కన నిలిచి వారిని ప్రోత్సహిస్తూ రాష్ట్ర మహిళా, బాల సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క గారు స్వయంగా గూడలను సందర్శించారు. హైదరాబాద్‌కి చెందిన సేవా సంస్థ "కాఫీడ్" (కాఫీడ్) సహకారంతో వరద ప్రభావిత గుత్తికోయ గూడల్లో 40 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం, పప్పులు, నూనె, సబ్బులు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి గారు ప్రతి కుటుంబంతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. గూడల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను అర్థం చేసుకుని తక్షణమే అవసరమైన సాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# దళారుల చేతుల్లో మోసపోవద్దు

### పత్తి రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు...







**తిమ్మాపూర్,నవంబర్12(పీసీడబ్ల్యూ న్యూస్):**దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం బెజ్జంకి మండలం ముత్తన్నపేట గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పత్తి రైతులు దళారుల బారినపడకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట ఉత్పత్తులు విక్రయించాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం వర్షాల కారణంగా పత్తి దిగుబడి తగ్గిందని, ఈ క్రమంలో ప్రైవేటు వ్యాపారులు,దళారులకు పత్తి విక్రయించకూడదన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం కన్నా ఈ ఏడాది పత్తికి మద్దతు ధర పెంచినందుకు ఈ అవకాశాన్ని పత్తి రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అయితే నాణ్యమైన పత్తికే ధర పలుకుతుందనే విషయాన్ని రైతులు గమనించాలన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసిందని,పత్తి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన రాకుండా ఉండేందుకు స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు.సాంకేతిక విధానంలో వివరాలు నమోదు చేసుకోవాలని, ఈ వివరాలను ప్రత్యేక యాప్ లోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేయించాలన్నారు. ఆ తర్వాతనే యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. పత్తి సేకరణ, చెల్లింపులన్నీ డిజిటల్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించడానికి ఈ యాప్ ఉపకరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్టు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ కుమార్, బోనాల రాజేశం, పులి సంతోష్, బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, పర్శ సంతోష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

**పెళ్లి రిసెప్షన్‌కు ఎమ్మెల్యే హాజరు**

గన్నేరువరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి పెళ్లి రిసెప్షన్ కు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అక్టోబర్ 31న తిరుమల సన్నిధిలో ఉపేందర్ రెడ్డి వివాహం జరుగగా, బుధవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్స్ లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ రిసెప్షన్ కు హాజరైన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి(మానకొండూర్),గోపగోని బస్వయ్య గౌడ్ (శంకరపట్నం), బండారి రమేశ్ (తిమ్మాపూర్),ముక్కిస రత్నాకర్ రెడ్డి (బెజ్జంకి), కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(చిగురుమామిడి), పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, సిరిగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకి లక్ష్మారెడ్డి,బొడిగె కొండయ్య గౌడ్,ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి,మామిడి అనిల్ కుమార్,ఆశిక్ పాషా, కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు సునీల్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వి.జ్యోతి, పద్మ, కె.పద్మ,దూలం దేవేంద్ర,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, తాళ్లపల్లి నరేశ్,కోంద్ర సురేష్,ఇర్ఫాన్, తమిశెట్టి రాజేష్, కానిగంటి కుమార్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై పోల్ ఫలితాలతో రాష్ట్ర ప్రజలు ఎవరివైపో తేలిపోనుంది

- విద్వేష ప్రసంగాలతో డిపాజిట్ కోల్పోనున్న బిజెపి
- ఇక ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే. - దొంతి గోపి, కాంగ్రెస్ నేత, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**కరీంనగర్ టౌన్ నవంబర్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** గత 9 ఏళ్ల పాలనలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి గెలుపు కోసం నగదు, మద్యం ఏరులై పారించినప్పటికీ, అభ్యర్థి ఎంపికలో తన రాజకీయ అనుభవాన్ని ప్రదర్శించిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యూహానికి తోడు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ల కార్యకర్తల విస్తృత స్థాయి ప్రచారంతో పాటు అభివృద్ధిని కాంక్షించే వారు విజ్ఞతతో ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిని స్వీకరించిన జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించనున్నారని పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు నిరూపించాయని నాయకులు, 30వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతి గోపి పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు ఇతర నేతలు రంగంలో దిగి, ఓటర్లను ప్రభావితం చేయడానికి ఎన్ని పన్నాగాలు పన్నినప్పటికీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ పార్టీనీ నమ్మలేదని, ఈ ఎన్నిక ఫలితాలతో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని స్పష్టం అవుతుందని ఇక కేటీఆర్ ముల్లె మూటా సర్దుకుని ఎక్కడి నుండి వచ్చారో అక్కడికే చేరుకునే సమయం ఆసన్నమైనదని ఎద్దేవా చేశారు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ద్వారా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని స్పష్టమైందని, ఇక భవిష్యత్తులో ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నామన్నారు.ఎన్నిక ప్రచారంలో భాగంగా బిజెపి కేంద్ర మంత్రులు బండి సంజయ్ కిషన్ రెడ్డి రాజకీయ పరిపక్వత లేని నాయకులలా తమ స్థాయిని దిగజారి చేసిన ప్రసంగాలతో ఇటు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అటు రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారు, ఒక సందర్భంలో ప్రశాంతమైన వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా వారు చేసిన ఉపన్యాసాలతో హైదరాబాద్ ప్రజలు ఆందోళన చెందడంతో పాటు ఈ విష సంస్కృతికి ఆద్యం పోస్తున్న బిజెపిని బొంద పెట్టాలని భావించినట్లుగా ఫలితాల సరళి కనబడుతుంది అన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ విజయపరంపర కొనసాగుతోంది

**ఇక్కడ అర్బన్ బ్యాంక్ ఎన్నికలు అక్కడ జూబ్లీహిల్స్ ఎన్నికలలో విజయం**

**రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతది**

**సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం**

**- సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు మరియు నగర సుందరీకరణ పనులు చేపడుతున్నాం**

**- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**




**కరీంనగర్,నవంబర్12(పీసీడబ్ల్యూ న్యూస్):**ముందే తెలిపినట్టు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బ్యాంక్ సభ్యులు కాంగ్రెస్ నాయకులను గెలిపించారని చైర్మన్ ఎన్నికతో అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చిందని అర్బన్ బ్యాంక్ కాంగ్రెస్ దే అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఎన్నికలలో కూడా భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుస్తుందని రాబోయే రోజుల్లో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే విజయ పరంపర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇక్కడి నుండి వెళ్లి జూబ్లీ హిల్స్ ఎన్నికలలో పనిచేసిన ప్రతి నాయకునికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామాలతో పాటు నగర ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతృప్తితో ఉన్నారని రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ ల మరియు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ల సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులం,కార్యకర్తలం మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.సుడా నిధులతో పలు అభివృద్ధి మరియు సుందరీకరణ పనులు చేపట్టామని రాజీవ్ చౌక్ సుందరీకరణతో పాటు రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు కూడలి సుందరీకరణ చేస్తున్నామని,ప్రధాన రహదార్లలోని డ్రైనేజీలపై వర్టికల్ గార్డెన్లు ఏర్పాటు చేస్తామని అల్గునూర్ బ్రిడ్జి పై గార్డెన్ ఏర్పాటు చేస్తామని వీటితో పాటుగా అవసరమైన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టి అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ పరంపర కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,ఎండి చాంద్,అస్థపురం రమేష్,అనిల్ కుమార్,మిరాజ్,బషీర్,భారీ,ఆంజనేయులు,అష్రఫ్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లిలో బండి సంజయ్ సైకిల్‌ల పంపిణి...




**మానకొండూర్,నవంబర్12(పీసీడబ్ల్యూ న్యూస్):**పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను బుధవారం పోలంపల్లి పాఠశాలలో పంపిణి చేసారు.స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ సైకిల్ లే కాకుండా 10 వ తరగతి వారి పరీక్ష ల ఫీజు లను కూడా కేంద్ర మంత్రే చెల్లించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.సైకిల్ లతో పాటుగా విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లిస్తున్నటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వొద్నాల రవీందర్,పడాల శ్రీనివాస్ గౌడ్,పడాల సారయ్య, రాపర్తి రవీందర్, బుడిగే మహేష్,బుడిగే నరేష్, కాశవేణి రాజు,పచ్చిమట్ల మల్లయ్య, పడాల తిరుపతి,రేగూరి సుగుణాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ, (దిశ) సమావేశం



**మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 12 (పి.సి.డబ్ల్యూ న్యూస్):**
బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ, (దిశ) సమావేశం కమిటీ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అధ్యక్షతన ప్రారంభమైన సమావేశం,పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా దిశ కమిటీ సభ్యులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, సంబధిత సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి , టీ షర్టులు పంపిణీ చేసిన దంతాలపల్లి మండల ఎంఈఓ ఎమ్.శ్రీదేవి




**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 12(పీసీడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్నీ కలిసి వస్తాయి. పాఠశాల ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు పెన్నులు విద్యార్థులకు దాతలు అందజేస్తారు. ప్రభుత్వ పాఠశాలలో చదవటం అంటే చదువులో రాణిస్తూ చదువుకున్న పాఠశాలకు పేరు తేవడమే కాకుండా తల్లిదండ్రుల పేర్లు కూడా నిలబెట్టే విద్యార్థులు ఎందరో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్లినవారు ఎందరో లేకపోలేదు. మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండల లోని పలు పాఠశాలలను బుధవారం ఎమ్. శ్రీదేవి సందర్శించడం జరిగింది. ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా దాట్ల ప్రాథమిక పాఠశాలలో చింతల మానస సురేష్ ఆర్థిక సహకారం ఎంఈఓ ఎంఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు టీ షర్ట్స్, పరీక్ష సామాగ్రి, టై బెల్ట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్ కే పాషా ప్రసంగిస్తూ మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు చింతల సురేష్ విద్యార్థులకు టీ షర్ట్స్, పరీక్ష సామాగ్రి, టై,బెల్ట్ అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అనిత, కవిత, ఆపర్ణ రామచంద్రు , తల్లిదండ్రులు ఉమా , వెంకటమ్మ పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

● ప్రమాదానికి నిలయంగా ట్రాన్స్ ఫార్మర్‌లు ● నిర్లక్ష్యంలో అధికారులు



**తల్లాడ, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తల్లాడ మండల పరిధిలో గొల్లగూడెం గ్రామం నందు ఏటికి వెళ్లే దారి నందు రెండు ట్రాన్స్ ఫార్మర్ లు ప్రమాదానికి నిలయంగా మారాయి. పొంచి ఉన్న ప్రమాదంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఐదు అడుగుల ఎత్తులో ఏర్పాటు కలిగి ఉంటుంది. అయితే దానికి ఇచ్చిన కనెక్షన్స్ సప్లై ఒక మనిషి నిలబడితే చేతికి తగిలే పరిస్థితి కనబడుతుంది. ఒకవేళ ఎవరైనా అనుకోని పరిస్థితులలో దానిని పట్టుకుంటే ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం లేకపోలేదు. దీనికి తోడు అటుగా వెళుతున్న గడ్డివాములు గల ట్రాక్టర్ వెళ్లే సమయాల్లో దానికంటుకుంటే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన వారు నిర్లక్ష్యం వీడకపోవడంతో ఏ సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అటుగా వెళుతున్న సందర్భాల్లో పొరపాటున చేయి తగిలితే అంతే సంగతులు. ఈ ట్రాన్స్ ఫార్మర్ వలన జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే దానికి అధికారులే బాధ్యత వహిస్తారా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు, బాటసారులు, వాహనదారులు కోరుతున్నారు.

## క్షయ రహిత మండలంగా తీర్చిదిద్దండి

● క్షయ వ్యాధిగ్రస్తులకు మనోధైర్యం కల్పించండి ● నిర్ధారణ పరీక్షలకు పంపండి ● ఎన్జీవో దాతలు న్యూట్రిషన్ సపోర్ట్ కిట్లు అందించండి




**కల్లూరు నవంబర్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** క్షయ రహిత మండలంగా తీర్చిదిద్దాలని క్షయ వ్యాధిగ్రస్తుల గృహాలను జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు సందర్శించారు. బుధవారం శాంతినగర్ ఏరియాలో క్షయ వ్యాధిగ్రస్తుల గృహాలను సందర్శించి క్షయ వ్యాధికి మందులు మధ్యలో ఆపిన వారికి వ్యాధి తీవ్రత గురించి వివరించి, మనో ధైర్యాన్ని కల్పిస్తూ అందుతున్న సేవలు గురించి తెలుసుకుంటూ.. బలమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి డాక్టర్ నవ్యకాంత్ తో మాట్లాడినారు. మండలములో టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం జరుగుతున్న తీరు గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలు గ్రామాల్లో క్షయ వ్యాధిగ్రస్తులను ప్రతిరోజు సందర్శించి వారికి మందులతో పాటు మనోధైర్యాన్ని, నమ్మకాన్ని కల్పించాలని తెలియజేసారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది ప్రతి 15 రోజులకు ఒకసారి క్షయ వ్యాధిగ్రస్తులను సందర్శించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి క్షయ వ్యాధి లక్షణాలకొరకు స్క్రీనింగ్ చేసి క్షయ నిర్ధారణ పరీక్షలకు పంపించాలని అన్నారు. తద్వారా ప్రతి పంచాయతీని క్షయ రహిత పంచాయతీగా, కల్లూరు మండలాన్ని క్షయ రహిత మండలంగా తీర్చిదిద్దగలమని తెలియజేశారు. మండలంలో ఎవరైనా ఎన్జీవోస్ దాతలు ఉంటే ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ సపోర్ట్ కిట్ లను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య కాంత్, డాక్టర్ అఖిల, సీనియర్ డాట్ ప్లస్ టిబి హెచ్ఐవి సూపర్వైజర్ వై సురేష్, టి.బి నోడల్ ఆఫీసర్ జి. రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ అక్తర్ బేగం, ఫార్మసిస్ట్ అనూష, ఏఎన్ఎంలు, ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నాయకుడు తుమ్మల యుగంధర్

● సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్

● తుమ్మల యుగంధర్ పట్టుదలతో 46వ డివిజన్ లో విద్యుత్ ఆధునీకరణ పనులు




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్నో ఏళ్లుగా పడాగబడి ఉన్న విద్యుత్ సమస్యను ప్రజల అవసరం దృష్ట్యా వెంటనే పరిష్కరించి డివిజన్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న యువ నాయకుడు యుగంధర్ బాబు అని సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అన్నారు. ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు నిర్వహిస్తున్న పల్లెబాట, పట్టణబాట కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొట్టమొదటి సారిగా 46వ డివిజన్ లో చేపట్టే విద్యుత్ పనులకు డీఈ రామారావు, ఏడీఈ నాగార్జున, ఏఈ క్రాంతి సింహ, సబ్ ఇంజినీర్ నాగరాజు, ఫోర్ మెన్, లైన్ ఇన్స్పెక్టర్ లు తదితరులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. 46వ డివిజన్ లో ఎన్నో ఏండ్లుగా రోడ్డుకు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాలు, ఇండ్ల మీదనుండి వెళున్న విద్యుత్ తీగలు, శిధిలావస్థలో ఉన్న స్తంభాలు, పెరిగిన అవసరాలకు తగ్గట్లు లేని విద్యుత్ (లోడ్) తీగల స్థానంలో కొత్త వాటిని అమర్చాలని యువ నాయకుడు తుమ్మల యుగంధర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి విద్యుత్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి, దానికి అంచనాలు వేయించి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మున్సిపల్ సాధారణ నిధుల నుండి 8,62,677 రూపాయల చెక్కు ను ట్రాన్స్ కోకు పంపించి ఎన్నాళ్లుగానో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు యుగంధర్ బాబు చరమగీతం పాడటం జరిగిందన్నారు. ఎంతో మంది నాయకుల వచ్చారు, పొయ్యారు కానీ పట్టుదలతో సమస్యను పరిష్కరించిన ఏకైక నాయకుడు తుమ్మల యుగంధర్ మాత్రమేనని 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాణాల లక్ష్మణ్ అన్నారు. మా డివిజన్ సమస్యల పట్ల వేగంగా స్పందిస్తున్న యుగంధర్ కు మా డివిజన్ ప్రజలు ఎల్లవేళల కృతజ్ఞతా భావంతో ఉంటారనీ అన్నారు. మన పరిసరాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి అని నమ్మే నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు అని, ఎంత మందికి మొరపెట్టుకున్నా పెడచెవిన పెట్టిన పనిని.. చేసి చూపిస్తున్న అభివృద్ధి ప్రదాతకు డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని లక్ష్మణ్ పేర్కొన్నారు.

# పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

● ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2938 మొబైల్ ఫోన్లు రికవరీ

● వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ బి. రామానుజం







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను (సీఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ బి. రామానుజం తెలిపారు.పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చెయ్యాలని లేకుంటే గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్ ద్వారా క్రైమ్ లో పాల్గొన్నట్లయితే ఫోను యజమానికి ఇబ్బంది కలుగుతుంది. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 30 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7998 పోగొట్టుకున్నట్లు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2938 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా.. నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీలో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఇంచార్జి హేమనాథ్, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అభినందించారు.

## ఖమ్మంను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను బుధవారం కలెక్టర్ తన చాంబర్లో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ... బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత మొట్టమొదటి జిల్లాగా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా ప్రజలు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతోముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. అని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన, సహకరించిన చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, ఎయిడ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె. శ్రీనివాస్, వి. రాజేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చందు నాయక్, ఉమెన్ హబ్ బాధ్యులు సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో దొంగల హల్ చల్...



**హన్మకొండ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హనుమకొండ రాంనగర్ ప్రాంతంలో దొంగల ముఠా హల్ చల్ సృష్టించింది. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు యత్నించిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. రాంనగర్ నివాసి మూడు ఎడ్ల కుమార్ స్వామి రైల్వే ఉద్యోగి కాగా, ఆయన భార్య రజిత అంగన్‌వాడీ టీచర్ ఉదయం 9 గంటలకు ఇద్దరూ డ్యూటీకి వెళ్లగా, సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్న రజిత తాళం పగలగొట్ట బడినట్లు గమనించి వెంటనే సుబేదారి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న క్లూస్ టీం తో వెంటనే సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద మరియు కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న పోలీస్ పిఆర్ఓ



**హన్మకొండ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి. ఆర్. ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి. ఆర్. ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐజీ యం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కామంచికల్ గ్రామ అభివృద్ధికి 21 కోట్ల 60 లక్షలు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమ ప్రాధాన్యం**

**కామాంచికల్‌లో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందిస్తూ, పేదోడికి భద్రత, భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం అని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి కామాంచికల్ గ్రామంలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గత 20 నెలల్లో కామాంచికల్ గ్రామంలో 94 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, నేడు మరో 30 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కామంచికల్ గ్రామంలో సీసీ రోడ్లకు డ్రైయిన్ లు కూడా నిర్మిస్తామని అన్నారు. కామంచికల్ నుంచి పాపటపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణానికి 17 కోట్ల రూపాయలు, కోయచిలక వరకు బీటీ రోడ్డుకు 2 కోట్ల 10 లక్షల రూపాయలు, స్మశాన వాటిక వరకు బీటి రోడ్డుకు 90 లక్షల రూపాయలు, తీర్థాల రోడ్డు మరమ్మత్తులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కామంచికల్ గ్రామ అభివృద్ధికి గత 22 నెలల్లో మొత్తం 21 కోట్ల 60 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రేషన్ లో సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. 30 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కామంచికల్ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ ద్వారా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఇర్రిగేషన్ ఎస్ఇ మంగలపూడి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# నవంబర్ 19న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం



**హన్మకొండ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అక్టోబర్ 1న జరగాల్సిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం అప్పుడు కొన్ని అనివార్య కారణాల వాయిదా అవ్వడంతో అట్టి దినోత్సవాన్ని నవంబర్ 19 న జరపాలని అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం ని పురస్కరించుకొని జిల్లా స్థాయి వయో వృద్ధుల వారోత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేయడం జరిగింది. అట్టి వారోత్సవాలలో భాగంగా తేది 12 -11 -2025 రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ (రేవ్) పోస్టర్ లాంచింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. 12 నవంబర్ నుండి నవంబర్ 19 వరకు వారం రోజుల వరకు వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని చెప్పడం జరిగింది తేది: 13-11-2025 న "యాక్టివ్ ఏజింగ్" అనే అంశం పై ఇస్కాన్ సంస్థ వారిచే అవగాహనా సదస్సు నిర్వహింప బడుతుంది.తేదీ: 14-11-2025 న వృద్ధాశ్రమాల లోని వయో వృద్ధుల క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు వాకతన్ ర్యాలీతేది: 15-11-2025 న వాకతన్ ర్యాలీ తల్లి దండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సుతేది: 17-11-2025 న తల్లి దండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సు సర్పంచ్, పంచాయితీ సెక్రటరీ లకు తల్లి దండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 పై అవగాహన మరియు ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు తేది:18-11-2025 న సర్పంచ్, పంచాయితీ సెక్రటరీ లకు తల్లి దండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 పై అవగాహన ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సుతేది: 19-11-2025 న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం తో ముగుస్తుందని జయంతి జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు , వయోవృధులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ, హనుమకొండ జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ డి ఓ రాథోడ్ రమేష్, ఎఫ్ ఆర్ ఓ రవికృష్ణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు యుగెందర్, రవీందర్ గౌడ్, లక్ష్మి నారాయణ, శంకరయ్య, సంపత్, నర్సింహులు వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆధ్యాత్మికం, ఆహ్లాదం, ఐక్యమత్యమే కమ్మవారి వనమహొత్సవం

**నవంబర్ 16న కమ్మ మహాజన సంఘం వనసమారాధన**

**తెలుగు రెండు రాష్ట్రాలకు ఖమ్మం వారి కమ్మ మహాజన వనసమారాధన ఆదర్శం**

**అత్యంత వైభవంగా జరిగే కమ్మవారి వనమహొత్సవంలో 'ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ' ప్రత్యేకం**

**జిల్లా నలుమూలల నుండి కమ్మ సమాజం కుటుంబ సమేతంగా కదిలి రావాలని పిలుపు**

**కమ్మ మహాజన సంఘ జిల్లా అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 16న జరగబోయే కార్తీక మాస వనసమారాధన ఆధ్యాత్మికం, ఆహ్లాదం, ఐక్యమత్యమే నిదర్శనంగా ఈసారి మరింత ఘనంగా, వైభవంగా జరగనుందని కమ్మ మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము లు పేర్కొన్నారు. చెరుకూరి వారి మామిడి తోటలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము ఇతర పెద్దలు మాట్లాడుతూ... వనసమారాధన ప్రధాన లక్ష్యం సమాజంలో బంధుత్వం, ఏకతా భావం, పరస్పర అవగాహన పెంపొందించుకోవడమేనని వారు తెలిపారు. "ఈ కార్యక్రమం కమ్మ సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు కుటుంబాలు, పిల్లలు, మహిళలు, యువత అంతా కలిసి ఆనందం పంచుకునే వేదికగా వనసమారాధన నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ ఏడాది వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల కోసం ప్రత్యేక పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నారన్నారు. అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో పాటు పలు క్రీడా పోటీలు కూడా ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, మట్టి వాసన ప్రతిబింబించేలా వేదిక అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించామని వారు తెలిపారు. సమయపాలన పాటిస్తూ కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో ఈ వనసమారాధనలో పాల్గొనబోతున్నారని వివరించారు.ఈ మహొత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాధం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వంటి పలువురు ప్రజా ప్రతినిధులు, సంఘ పెద్దలు, మేధావులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారన్నారు.కమ్మ మహాజన సంఘం కేవలం సామాజిక వేదిక మాత్రమే కాదు, సేవా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను ముందుకు తీసుకెళ్తున్న ఓ మంచి కుటుంబం. వనసమారాధన కమ్మ సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. పిల్లలకు వినోదం, పెద్దలకు ఆధ్యాత్మిక స్ఫూర్తి, మహిళలకు గుర్తింపు కలిగించేలా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మీడియా సహకారం వల్ల సంఘ కార్యకలాపాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయని, ఈ సత్సమాజ కార్యక్రమాన్ని అందరికీ చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో విలువైనదని వారు కృతజ్ఞతలు తెలిపారు. వనసమారాధన కార్యక్రమం విజయవంతం కావడానికి కమ్మ సంఘం ఏర్పాటు చేసిన కమిటీలతో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సంఘ ప్రతినిధులు తెలిపారు. నవంబర్ 16న జరగబోయే ఈ వనసమారాధనలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక బంధం ఉట్టిపడేలా కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నున్నా మాధవరావు, మందడపు సుధాకర్, వనమా వాసు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, మందడపు రామకృష్ణ, కొత్తపల్లి నీరజ, వై.వి, బత్తిని నాగప్రసాద్, బాబ్జి, కేతినేని హరీష్, కొల్లి వెంకటేశ్వరరావు, గరికపాటి వెంకట్రావు, రావూరి సైదుబాబు, దిరిశాల వెంకటేశ్వరరావు, వల్లభనేని రామారావు, నున్నా నవీన్, పోటు శరత్, కమ్మ మహాజన సంఘం సంఘం వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలాకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి సత్యనారాయణప్రసాద్, డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# మాస్టర్ ఆఫ్ లాలో గోల్డ్ మెడల్ అందుకున్న కలకోల అనిల్

**• న్యూఢిల్లీ వేదికగా అనిల్‌కీ గోల్డ్ మెడల్ సత్కారం**






**హన్మకొండ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఇంటర్నేషనల్ లా ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ న్యూ ఢిల్లీలో గల ఈ యూనివర్సిటీలో ఎల్ ఎల్ ఎం చదువును పూర్తి చేసినందుకు న్యూఢిల్లీ లో వరంగల్ జిల్లాకు చెందిన కలకోల అనిల్ కు బంగారు పథకం తో పాటు సత్కారం లభించింది. ఈ సందర్భంగా తన తల్లి దండ్రులు కలకోల అశోక్ బాబు, రేణుక ఆనందంతో ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకోవాలన్నారు. చిన్నప్పటి నుండి కష్టపడి న్యాయవాది వృత్తిలో పేదవారికి ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కుమారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉ ద్విఘ్న భరితంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్ మాట్లాడుతూ ఏడవ తేదీ నవంబర్ 2025 న న్యూఢిల్లీ లోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యం లో గోల్డ్ మెడల్ అందుకున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు పలు సంస్థలు సత్కారం చేయనున్నాయి. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు ఉన్న గౌరవాన్ని ఆయన మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగి పోయారు. ఈ కార్య క్రమంలో చీఫ్ గెస్టా వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిపి రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో అంతమొందించాలి

**ఢిల్లీ బాంబు పేలుడు ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హొంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతదేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 13 మంది అమాయకులు మరణించడం బాధాకరమని, ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హొంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం కొత్త బస్టాండ్ సెంటర్లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ... ఢిల్లీలో శాంతిభద్రతలు కేంద్ర హొం మంత్రిత్వ శాఖ నియంత్రణలో ఉన్నాయని ప్రగల్భాలు పలికిన అమిత్ షా, ఇంతటి ఘోరం జరుగుతున్నా ఇంటెలిజెన్స్, రా, నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, నిఘా విభాగాలు నిద్రావస్థలో ఉండటం మోడీ ద్వంద్వ పాలనకు నిదర్శనమన్నారు. అమిత్ షా మన దేశంలో భద్రత కల్పించడంలో తన పాత్రను మరచిపోయి, ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని ధ్వజమెత్తారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చాలా చురుగ్గా ఉన్నారని, ప్రచారం ముగిసిన తర్వాత కూడా బీహార్‌లో ఉండటం చూస్తే , ఇది రాజకీయ కోణంలో బీజేపీ నీచ శవ రాజకీయాలకు తెరలేపిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పెహల్‌గామ్ దాడి తర్వాత కూడా ఈ ప్రభుత్వం ఇంతకు ముందు చేసిన తప్పు నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదన్నారు. ఇంటెలిజెన్స్ వైఫల్యాన్ని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు పోటు పూర్ణచంద్రరావు, జిల్లా సహాయ కార్యదర్శులు శివ, వంశి, గోపి, ఉపేందర్, చరణ్, సాయి, ప్రణయ్, కుమార్, సలీం, ఇస్మాల్, ఆబిద్, సుమంత్, జాఫర్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం చెరువులో గుర్తు తెలియని శవం లభ్యం



**హన్మకొండ,నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హసన్ పర్తి మండలం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు హసన్ పర్తి పోలీసుల విన్నపం తేది: 12-11-2025 రోజున మధ్యాహ్నం 2 గంటలకు, నాగారం గ్రామా శివారు లోని రజక సంఘం స్మశాన వాటిక దగ్గర, నాగారం గ్రామా చెరువు ఇన్వాల్వ్ వాటర్ లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి అందదా వయస్సు 25 సం.రాలు పడి చనిపోయి ఉన్నాడు. అతను నలుపు రంగులో ఉండి, ఎత్తు అందదా 5.6 అడుగులు ఉన్నాడు, నలుపు రంగు జీన్స్ ప్యాంటు, నలుపు రంగు టీ-షర్టు దరించి ఉన్నాడు. అతని చాతి పై సంతోష్ కమల అని టాటూ ఉంది, కుడి చెయ్యి పై, మెడ ఎడమ వైపు టాటూ ఉంది. ఎడమ చెవి కి కమ్మ ఉండి, మెడలో వెండి గొలుసు ధరించి ఉన్నాడు. చుట్టూ చేపలు పట్టినట్టుగా గాలాలు, ఒక సంచిలో చేపలు ఉన్నాయి. కావునా ఆచూకి తెలిసినా వారు ఈ కింది నెంబర్ లకు 87126851248712685098 తెలియ జేయాలని హసన్ పర్తి సి ఐ వి. చేరాలు కోరారు.

# ‘హుండాయ్ వెన్యూ’ కొత్త కారు విడుదల

**‘హుండాయ్ వెన్యూ’ నూతన కారును ఆవిష్కరించిన జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ బి. రాజశేఖర్, భారత్ గ్రూప్ చైర్మన్ కె సుభాష్ చంద్రబోస్‌లు**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కంపెనీ తాజా సాంకేతికతతో రూపొందించిన ‘ది ఆల్ న్యూ హుండాయ్ వెన్యూ’ మోడల్స్ నూతన కారులను పలు ఆధునిక ఫీచర్లతో వాహనదారులకు సరసమైన ధరలతో అందుబాటులో ఉండేవిధంగా భారత గ్రూప్ చైర్మన్ కె సుభాష్ చంద్రబోస్, జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ బి. రాజశేఖర్ లతో కలిసి ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని సిసి సర్కిల్ వద్దగల భారత్ హుండాయ్ ఖమ్మం నందు బుధవారం నూతన హుండాయ్ వెన్యూ’ కారును ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ‘హుండాయ్ వెన్యూ’ నూతన కారు 5 సీటర్ కాంపాక్ట్ కలిగి, డ్రైవర్, పాసింజర్ వెంటిలేటెడ్ సీట్స్, 4-వే ఎలక్ట్రికల్ డ్రైవర్ సీట్ హైట్ అడ్జస్ట్మెంట్, 12.3 టచ్ స్క్రీన్, డిజిటల్ క్లస్టర్, 360 డిగ్రీస్ కెమెరా, 4 వీల్ డిస్క్ బ్రేక్స్, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్ విత్ ఆటో హోల్డ్, 375 లీటర్ల బూట్ స్పేస్ వంటి ఫీచర్లు అదేవిధంగా ఇందులో కప్పా 1.2 లీటర్ ఎంపీఐ పెట్రోల్, టర్బో జీడీఐ పెట్రోల్, 1.5 ఎల్ సీఆర్డిఐ డీజిల్ ఇంజన్ ఆప్షన్లలో మొత్తం 8 వేరియంట్లు లభ్యమవుతున్నాయని తెలిపారు. నూతనంగా ఆవిష్కరించబడిన ఈ హుండాయ్ వెన్యూ కారు ప్రారంభ పెట్రోల్ వేరియంట్ ఎక్స్ షోరూం ధర 7.89 లక్షలుగా, ప్రారంభ డిజిల్ వేరియంట్ ఎక్స్ షోరూమ్ ధర 9.69 లక్షలు గా అతి తక్కువ ధరలకే లభించునని ఇప్పటికే ఖమ్మంలో 50 కార్లు బుక్ చేయడం జరిగిందని తెలిపారు. అత్యాధునిక ఫీచర్లతో సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చిన హుండాయ్ వెన్యూ కారు ను వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీఈవో షయాన్ కృష్ణ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లు సతీష్, రేచల్, ఆర్కా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

**విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదు**

**రేషన్ డీలర్ షిప్పులపై ఉన్న ఆసక్తి మెడికల్ కళాశాలపై చూపండి**

**ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**



**పులివెందుల నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలపై చూపుతున్న సవతి తల్లి ప్రేమను మానుకోవాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఆయన ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్య నిర్వహణను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ,ఇతర నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలు పిల్లలు వైద్య విద్యను అందించేందుకు కోసమే రాష్ట్రంలో వైద్య కళాశాలలను తీసుకువచ్చారని అయితే ప్రస్తుతం పేద వైద్య విద్యార్థులకు న్యాయం జరిగేలా లేదన్నారు కూటమీ ప్రభుత్వం పేద ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపుతోందన్నారు . ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో నడిపిస్తామనడం మానుకోవాలి అన్నారు దీని వల్ల పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు నాడు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు వైద్యంతోపాటు విద్య అందాలన్న ఉద్దేశంతోనే వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విధంగా తీసుకువచ్చారని అయితే ప్రస్తుతం ఆ ప్రయోజనాన్ని నీరు కార్చేందుకే కోటమీ ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో వైద్య కళాశాలలను నిర్వహించాలంటూాందన్నారు దీనిని నిరసిస్తూ రాష్ట్రంలోని విద్యార్థులు కోటి సంతకాల సేకరణ చేశారన్నారు .ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దీనిని గమనించి ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో కాకుండా కేవలం ప్రభుత్వం మాత్రమే వైద్య కళాశాలల ను నిర్వహించాలన్నారు. ఈ ప్రాంతంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వం మెడికల్ కళాశాలకు వైసీపీ ప్రభుత్వ హయాంలో తెచ్చిన ఆధ్యాత్మిక పరికరాలను కర్నూలు గుంటూరు ప్రాంతాలకు తరలిస్తూ ఉంటే చూస్తూ ఊరుకుండిపోయారు అన్నారు తెలుగుదేశం పార్టీ ఈ ప్రాంత నాయకులు చేతనైతే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానాన్ని ఆపాలని పేర్కొన్నారు అంతేగాని వైసీపీ కార్యకర్తలు నాయకులపై కేసులను బనాయించేందుకు కుట్రలు పన్న వద్దంటూ ఆయన పేర్కొన్నారు. కడప జిల్లాతో పాటు పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏమి చేశారో చెప్పాలన్నారు అంతేకానీ రేషన్ డీలర్ షిప్పులు కైవసం చేసుకోవడం, ఆనిమేటర్ల పై డ్వాక్రా సంఘాలపై కక్ష సాధింపు చర్యలు చేయడం మానుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సతీష్ కుమార్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మన ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా మౌలానా ఆజాద్ పురస్కార ప్రదానోత్సవం



**ప్రొద్దుటూరు నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్థానిక ఆంధ్రకేసరి రోడ్డులోని శాంతినికేతన్ హై స్కూల్ నందు 11 నవంబర్ 2025 మంగళవారం రాత్రి మన ప్రజా సేవాసమితి శాంతినికేతన్ హై స్కూల్ సంఘ సేవ న్యూస్ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఎడవల్లి రమణయ్య హరికథ భాగవతార్ ప్రార్థన గీతంతో ప్రారంభించి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్తమ సేవలందించిన ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మౌలానా ఆజాద్ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించినట్లు మన ప్రజా సేవా సమితి సంఘ సేవ న్యూస్ ఛానల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ తెలియజేశారు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు మండల విద్యాధికారిని బి సావిత్రమ్మ మాట్లాడుతూ విద్యావేత్తగా రచయితగా బహుభాషా కోవిదులుగా స్వాతంత్ర్య సమరయోధులుగా కీర్తి గడించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశంలో 11 సంవత్సరాలు ప్రథమ విద్యా శాఖ మంత్రిగా విద్యారంగంలో అనేక నూతన సంస్కరణలను ప్రవేశపెట్టారని అటువంటి మహనీయుని పేరుతో విద్యారంగానికి సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించి పురస్కారాన్ని అందజేయడం అభినందనీయమని మన ప్రజా సేవాసమితి కార్యవర్గానికి విద్యాశాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు విశిష్ట అతిథులుగా హాజరైన ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ శ్యాంసుందర్ రెడ్డి మన ప్రజా సేవాసమితి గౌరవాధ్యక్షులు ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి శీను శాంతినికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ షఫీ అహ్మద్ లు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహోన్నత వ్యక్తి జయంతిని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సముచితమైనదని భావితరాలు మౌలానా ఆజాద్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ సమాజాన్ని ఆవిష్కరింప చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి సంఘసేవ న్యూస్ ఛానల్ కార్యవర్గ సభ్యులు ఎస్టియు సంఘ నాయకులు సభ్యులు ఏపీటీఎఫ్ సంఘ నాయకులు సభ్యులు ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు సభ్యులు ఎంపీజే సంఘ నాయకులు సభ్యులు శాంతినికేతన్ హై స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చిట్యాల ఆదర్శ పాఠశాలలో అక్రమంగా నియామకం

- ఎలాంటి పత్రిక ప్రకటన లేకుండానే నియామకం
- ఇష్టానుసారం ఏజెన్సీలు నియామకాలు
- అర్హులు ఐన ,ప్రతిభ వంతులు ఐన అభ్యర్థులకు నష్టం
- వెంటనే DEO స్పందించాలి.. లేదా ఆందోళనలు తప్పవు



**చిట్యాల అక్టోబర్ 12 (పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల ఆదర్శ పాఠశాలల్లోని ఉన్న పోస్టులనుప్రభుత్వ నిబంధనల ప్రకారం భర్తీ చేయాలి లేదంటే ఆందోళనలు తప్పవు అని అన్నారు మొగుళ్ళపల్లి మండలంలోని కొరికి శాల కస్తూర్బా బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్నటువంటి పిటి పోస్టును పెర్మనెంట్ ప్రిన్సిపాల్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు . టేకుమట్ల మండలంలోని కస్తూర్బా వసతి గృహంలో ఉన్నటువంటి వాచ్మెన్ పోస్టు అసిస్టెంట్ కుక్కుపోస్టూ స్వీపర్ పోస్టులను పారదర్శకంగా నియమించాలి అన్నారు. చిట్యాల. మొగులపల్లి. టేకుమట్ల.ఈ మూడు మండలాల్లో వసతి గృహాలలో ఉన్నటువంటి కాళీ పోస్టుల్లో భర్తీ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్ రాజు పాల్గొన్నారు

# ఉచిత చేప పిల్లలు పంపిణీ

**కల్లూరు, నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామ పంచాయతీ లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల పురోగతికోసం వంద శాతం సబ్సిడీతో అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. పెద్దూరు చెరువులో చేప పిల్లలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మత్సశాఖ సొసైటీ సభ్యులు విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు గాయం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట నాగేశ్వరరావు మత్స్య శాఖ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విజయానికి విద్య కీలకం

**విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రమే కాదు**

**సమాజానికి ఉపయోగపడాలి**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్**







**కర్నూలు 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :**విజయానికి విద్య కీలకమని, విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.బుధవారం నగరం లోని ఏ.క్యాంప్ లో ఉన్న మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ లో మాంటిస్సోరి సంస్థల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమం లో గవర్నర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత స్వర్గీయ కళ్యాణమ్మ అంకిత భావంతో విద్యా రంగం అభివృద్ధి కి కృషి చేశారని, పిల్లల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడంలో మాంటిస్సోరీ విద్యాసంస్థలు కృషి చేశాయని తెలిపారు. పరిశ్రమల శాఖా మంత్రి టిజి భరత్, నంద్యాల ఎంపీ డాక్టర్ బి.శబరి, అనేక మంది రాజకీయ నాయకులు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఐఎఎస్, ఐపిఎస్ అధికారి, వైద్యులు, న్యాయవాదులు, పైలట్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు మాంటిస్సోరి విద్యా సంస్థలలో చదువుకున్నారన్న విషయం తెలిసి చాలా సంతోషంగా ఉందన్నారు. విద్య ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. అసమానతలను తగ్గించడంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు.విద్య సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుందని, పేదరిక చక్రాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్నారు.బాలికలు, మహిళలు చదువుకున్నప్పుడు వారి కుటుంబాలతో పాటు సమాజం కూడా ప్రయోజనం పొందుతుందన్నారు.. ప్రభుత్వం బాలికల విద్య, లింగ సమానత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం ద్వారా బాలికల విద్య ను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, దీని వల్ల సమాజానికి మేలు కలుగుతుందని గవర్నర్ పేర్కొన్నారు. విద్య బలమైన, ఆరోగ్యకరమైన సృజనాత్మక మరియు అభివృద్ధి చెందిన సమాజాన్ని సృష్టించడానికి ఉపయోగపడే శక్తివంతమైన సాధనం అన్నారు. క్రమశిక్షణ మరియు సమయ నిర్వహణ ద్వారా జీవితంలో విజయం సాధించబడుతుందన్నారు. పాఠశాలలు ఈ లక్షణాలను విద్యార్థులకు చిన్నప్పటి నుండే నేర్పించాలని, విద్యార్థులు సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం లాంటివి నేర్పించాలన్నారు. ఈ నైపుణ్యాలు నేటి వృత్తిపరమైన ప్రపంచంలో చాలా ముఖ్యమైనవి అని గవర్నర్ పేర్కొన్నారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో 50 సంవత్సరాల క్రితమే కీర్తిశేషులు కళ్యాణమ్మ మాంటిస్సోరీ పాఠశాలకు పునాది వేశారన్నారు. ఇప్పుడు 50 సంవత్సరాల తర్వాత మాంటిస్సోరీ విద్యా సంస్థలు అనేక బ్రాంచ్ లు ప్రారంభించి వేలాది మంది విద్యార్థులకు చదువును నేర్పిస్తున్నారని తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాంటిస్సొరి విద్యాసంస్థలు విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేద్దాం



**కర్నూలు నవంబర్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్) :-**డిసెంబర్ 13న జరగనున్న జాతీయా లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని కబర్ధి అన్నారు. బుధవారం జిల్లా కోర్ట్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి జడ్జిలతో వచ్చే నెల డిసెంబర్ 13న జరగబోయే నేషనల్ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్టులలో పెండింగ్ లో ఉన్న రాజీకాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూసేకరణ కేసులు మరియు సివిల్ కేసులను ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించాలా కృషి చేయాలని కోరారు. ప్రతిరోజు ప్రీ లోక్ అదాలత్ లను పెట్టి త్వరితగతన ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈ సదస్సులో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, ఏడవ అదనపు జిల్లా జడ్జి లక్ష్మీరాజ్యం, సిబిఐ కోర్టు జడ్జి శోభారాణి, పోక్సోకోర్టు జడ్జి రాజేంద్ర బాబు, ఏసీబీ కోర్టు జడ్జి శ్రీవిద్య, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, సీనియర్ సివిల్ జడ్జిలు మల్లేశ్వరి, దివాకర్, జూనియర్ సివిల్ జడ్జిలు సరోజనమ్మ అపర్ణ,అనిల్ కుమార్, అనూష తదితరులు పాల్గొన్నారు.

# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

## ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్



నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.



# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు

భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం



ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.


# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!




# న్యాయపరమైన చిక్కుల్లో దుల్కర్ సల్మాన్ 'కాంత' చిత్రం





ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా, టాలీవుడ్ స్టార్ రానా దగ్గుబాటి సహ నిర్మాతగా వ్యవహరించిన 'కాంత' చిత్రం విడుదలకు ముందే న్యాయపరమైన వివాదంలో చిక్కుకుంది. తమిళ చిత్ర పరిశ్రమ తొలి సూపర్‌స్టార్‌గా ఖ్యాతి పొందిన ఎం.కె. త్యాగరాజ భాగవతార్ జీవితం ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. అయితే, ఈ చిత్రంలో తమ తాతగారిని అవమానకరంగా, వాస్తవాలకు విరుద్ధంగా చూపించారని ఆరోపిస్తూ ఆయన మనవడు త్యాగరాజన్ (64) చెన్నై సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, దుల్కర్ సల్మాన్, చిత్ర నిర్మాణ సంస్థలకు నోటీసులు జారీ చేసింది.సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన 'కాంత' చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించారు. రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తమిళనాడు ప్రభుత్వ రిటైర్డ్ జాయింట్ సెక్రటరీ అయిన పిటిషనర్ త్యాగరాజన్ తన పిటిషన్‌లో పలు కీలక అంశాలను లేవనెత్తారు. ప్రముఖుల జీవిత కథలను సినిమాగా తీయాలంటే వారి చట్టపరమైన వారసుల నుంచి అనుమతి తీసుకోవడం తప్పనిసరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సినిమాలో పాత్రల పేర్లు మార్చినప్పటికీ, ప్రజలు సులభంగా ఇది ఎవరి కథో గుర్తుపట్టగలరని ఆయన పేర్కొన్నారు.సినిమాలో తన తాత ఎం.కె. త్యాగరాజ భాగవతార్ అనైతిక జీవితం గడిపినట్లు, కంటి చూపు కోల్పోయి, చివరి రోజుల్లో అప్పుల ఊబిలో కూరుకుపోయి మరణించినట్లు చిత్రీకరించారని త్యాగరాజన్ ఆరోపించారు. "మా తాతకు ఎలాంటి చెడు అలవాట్లు లేవు. ఆయనకు సొంత బంగ్లా, ఖరీదైన కార్లు ఉండేవి. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా చూపించడం సరికాదు" అని ఆయన కోర్టుకు విన్నవించారు.ఈ పిటిషన్‌ను స్వీకరించిన చెన్నై సివిల్ కోర్టు, నవంబర్ 18లోగా దీనిపై వివరణ ఇవ్వాలని దుల్కర్ సల్మాన్, రానాకు చెందిన నిర్మాణ సంస్థతో పాటు ఇతర ప్రతివాదులను ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ వ్యవహారం... సిట్ విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యారు. సీఐడీ కార్యాలయంలో అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో నటుడు విజయ్ దేవరకొండను నిన్న విచారించారు. ఈ కేసులో ప్రకాశ్ రాజ్ జులై 30న ఈడీ విచారణకు హాజరయ్యారు.బెట్టింగ్ యాప్‌లకు కొందరు సినీ తారలు, సెలబ్రిటీలు ప్రచారం చేశారు. ఈ యాప్‌లకు బానిసలైన కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఈ మేరకు వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. దీంతో విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆయా కేసుల్లో ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు.

